SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## సాంఘికశాస్త్రం
## (తెలుగు మీడియం)
## పార్టు - ఎ & బి

**తరగతి: 7)** **(గరిష్ఠ మార్కులు: 80)** **(సమయం: 2.45 గం॥**

**మార్కులు: 60** **పార్టు - ఎ** **సమయం: 2 గం॥**

*సూచనలు:*

1. *ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2.30 గంటలు కేటాయించబడినది.*
2. *పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.*
3. *పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.*
4. *మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి, ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.*

* * *


### సెక్షన్ - 1

*సూచనలు:* *1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*
*2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.* *4×8=32*

1. రాజుల కాలంలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాలు, కోటలు నిర్మాణాలకు ఖర్చు చేయగా, ప్రస్తుత ప్రభుత్వాలు పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఏ ఏ కార్యక్రమాలపై వెచ్చిస్తున్నారో వివరించి, వ్యాఖ్యానించండి ?

*(లేదా)*

క్రింది గ్రాఫ్‌లను పరిశీలించి, వ్యాఖ్యానించండి.




*ప్రశ్న:* భూమిపై నీటి లభ్యత గురించి గ్రాఫ్‌లో ఇచ్చిన సమాచారం జాగ్రత్తగా చూసి, మన జీవితాల్లోను, భూమిపైన నీటి లభ్యత గురించి వ్యాఖ్యానించండి.

*[Turn Over*

2. మత్స్యకారులు డబ్బుకోసం మధ్యవర్తులపైన ఆధారపడకుండా ఉండాలంటే మీరే పరిష్కారమార్గాలను సూచిస్తారు ?

*(లేదా)*

ఆనాడు శక్తివంతమైనవారు స్వంతభూములను కలిగి, ఇతర రైతుల నుండి, వర్తకుల నుండి, వృత్తిపనివారల నుండి సుంకాలు లేదా శిస్తు వసూలు చేసేవారు. నేడు శక్తివంతమైన వారు ఇలా చేయగలరా ? కారణాలు తెలపండి ?

3. క్రింది పట్టికను పరిశీలించి, దిగువ ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

| *పాలకుని పేరు* | *పాలనా కాలం* | *ప్రత్యేకతలు* |
|---|---|---|
| 1. రెండవ పోలరాజు | 1116–1157 | 1. కాకతీయ సామ్రాజ్య తొలి పాలకులు |
| 2. రుద్రదేవుడు | 1158–1195 | 1. రాజధాని హన్మకొండ నుండి ఓరుగల్లుకు మార్చారు.<br>2. కొత్త రాజధానిని ప్రణాళికా బద్ధంగా నిర్మించాడు.<br>3. వేయిస్తంభాల గుడిని హన్మకొండలో నిర్మించాడు. |
| 3. గణపతి దేవుడు | 1199–1262 | 1. సుదీర్ఘ కాలం పాటు పాలన అందించినాడు. |
| 4. రుద్రమదేవి | 1262–1289 | 1. అత్యంత ధైర్య సాహసాలు గల మహిళా పాలకురాలు.<br>2. 27 సం॥పాటు చక్కని పరిపాలన అందించింది. |
| 5. ప్రతాపరుద్రుడు | 1289–1323 | 1. కడపటి చక్రవర్తి |

*ప్రశ్నలు:*

1) వేయి స్తంభాల గుడిని హన్మకొండలో నిర్మించినవారు ఎవరు ?

2) రుద్రమదేవి పాలనా కాలమేది ?

3) హన్మకొండ నుంచి ఓరుగల్లుకు రాజధాని మార్పిడి చేసినవారెవరు ?

4) కాకతీయ సామ్రాజ్యాన్ని ఎక్కువ కాలం పరిపాలించిన చక్రవర్తి ఎవరు ?

*(లేదా)*

*[Contd..on 3rd page*

4. క్రింద ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ పటములో నదులను గుర్తించుము.

1) గోదావరి 2) కృష్ణ 3) పెన్నా 4) పాపఘ్ని

***(లేదా)***

క్రింద ఇచ్చిన భారతదేశ పటములో దిగువ పేర్కొన్న ప్రాంతాలను గుర్తించుము.

1) శ్రీనగర్ 2) న్యూఢిల్లీ 3) ముంబాయి 4) కోల్‌కత్తా

***సెక్షన్ - 2***

***సూచనలు: 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.***

***2) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.*** ***5×4=20***

5. ప్రజలకు పటాలు (మ్యాపులు) ఏవిధంగా ఉపయోగపడతాయి ?

6. జలచక్రం ప్రధాన దశలను వివరించండి.

7. కాకతీయ రాజులు, సామంతులు వ్యవసాయాభివృద్ధికోసం చెరువులు త్రవ్వించారు. ఇప్పుడు ఎలా ఉపయోగపడుతున్నాయి ?

8. క్రింది పేరాను చదివి, సమాధానాలు వ్రాయుము.

ఆంధ్రప్రదేశ్‌లోని భూమి లోపలి పొరలలో ఎక్కువ భాగం గట్టిగా, నీరు పీల్చని గ్రానైట్ పొరలలో ఉంది. కానీ ఈ పొరల పై భాగంలో (సుమారు 20 మీటర్లు) పగుళ్లు ఉండి అక్కడ నీరు చేరి ఉంది. వీటిలో చాలా రాతి పొరలు 50 నుండి 100 మీటర్ల వరకు నెర్రెలిచ్చి ఉంటాయి. ఈ నెర్రలలో కూడా నీరు చేరి ఉంటుంది. సాధారణంగా మనం తవ్వే బావులు పై పొరలలోని నీటిని పొందడానికి ఉపయోగపడతాయి. కానీ యంత్రాల సహాయంతో తవ్వే గొట్టపు బావులు లోతైన నెర్రెల వరకూ పోయి అక్కడ చేరిన నీటిని వెలికి తీయడానికి సహాయపడతాయి.

***ప్రశ్నలు:***

1) ఆంధ్రప్రదేశ్‌లోని భూమి లోపల ఏ రాతి పొర ఉంది ?

2) గ్రానైట్ రాతిపై పొర ఎన్ని మీటర్ల లోతు వరకు పగుళ్ళు ఉండి నీరు చేరుతుంది ?

3) సాధారణంగా మనం తవ్వే బావులు ఏ పొరలోని నీటిని పొందదానికి ఉపయోగపడతాయి.

4) గ్రానైట్ రాతిలో నెర్రెల గరిష్ఠంగా ఎన్ని మీటర్ల లోతు వరకు వుండి అక్కడ నీరు చేరుతుంది ?

9. చోళుల దేవాలయాలతో అనుబంధ కార్యక్రమాలేవి ?

SET - II

## సెక్షన్ - 3

*సూచనలు:* *1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.*

*2) ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.* *4×2=8*


*3) క్రింది ప్రశ్నలకు సమాధానాలను రెండు మూడు వాక్యాలలో వ్రాయుము.*

10. కాంటూరు రేఖలు అనగానేమి ?

11. మత్స్యకారుల టూల్ కిట్‌లో ఏమేమి ఉంటాయి ?

12. చోళుల పాలనాకాలం నాటి గ్రామపాలన, నేటి పాలనకు ఎలా ఆదర్శమైనది ?

13. క్రింది పటాన్ని పరిశీలించి, సమాధానం వ్రాయుము.




*ప్రశ్నలు:*

1) సింగూరు గ్రామం సముద్ర మట్టానికి ఎంత ఎత్తులో ఉంది ?

2) సింగూరు గ్రామం నుంచి కొండ శిఖరం ఎత్తు ఎంత ?

* * * * *

SET - II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## సాంఘికశాస్త్రం
## (తెలుగు మీడియం)
## పార్టు - బి

**తరగతి: 7)** **(మార్కులు: 20)** **(సమయం: 30 ని॥**

**విద్యార్థిపేరు:.............................................క్రమసంఖ్య:.............................................**

| విద్యా ప్రమాణం | విషయావగాహన | పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని, వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్న నెంబర్లు | 5,6,9, 10,11 Part-B (1-16) | 1 | 3,8 | 2 | 4,13 Part-B 17,18 | 7,12 Part-B 19,20 | 33 |
| కేటాయించిన మార్కులు | 32 | 8 | 12 | 8 | 12 | 8 | 80 |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

*సూచన:* ***1) క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానమును గుర్తించి దానిని సూచించు అక్షరమును బ్రాకెట్లలో వ్రాయుము.***

***2) ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.*** ***20×1=20***

***3) కొట్టివేతలు, దిద్దటం పరిగణనలోనికి తీసుకోబడవు.***

1. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనుటకు ముందస్తు హెచ్చరికల విధానమును అభివృద్ధి చేయాల్సిన బాధ్యత గలవారు ( )
   ఎ) ప్రజలు బి) స్వచ్ఛంధ సంస్థలు
   సి) ప్రభుత్వం డి) జ్యోతిష్యులు

2. భాష్పీభవనం ఏ కాలంలో ఎక్కువగా ఉంటుంది ( )
   ఎ) శీతాకాలం బి) వేసవికాలం సి) వర్షాకాలం డి) పైవేవీ కావు

3. గ్రహాలలో నీరు సమృద్ధిగా గల ఏకైక గ్రహం..... ( )
   ఎ) భూమి బి) అంగారకుడు సి) బుధుడు డి) శని

*[Turn Over*

4. సముద్ర భూతలంలో లోతైన ప్రాంతం..... ( )

ఎ) ఖండతీరపు అంచు బి) ఖండతీరపు వాలు

సి) సముద్ర అగాధం డి) లోతైన సముద్ర మైదానం

5. ఒక ప్రదేశం యొక్క ఎత్తును ఎక్కడ నుంచి లెక్కించాలి. ( )

ఎ) పర్వత శిఖరం నుండి బి) సముద్రమట్టం నుండి

సి) లోయ దిగువ భాగం నుండి డి) తక్కువ ఎత్తు నుండి

6. ప్రతి గ్రామంలో రైతులతో కూడిన మండలిని ఏమంటారు ? ( )

ఎ) ఉర్ బి) నాడు సి) కొట్టాయం డి) వేలనాడు

7. పాండవులు ఈ వంశస్థులు ..... ( )

ఎ) చంద్ర బి) సూర్య సి) వశిష్ట డి) భరద్వాజ

8. కాకతీయుల రాజధాని....... ( )

ఎ) హైదరాబాదు బి) ఓరుగల్లు (వరంగల్లు)

సి) హంపి డి) ధాన్యకటకం

9. మార్కోపోలో వీరి పాలనా కాలంలో కాకతీయ సామ్రాజ్యాన్ని సందర్శించెను ( )

ఎ) గణపతిదేవుడు బి) రుద్రమదేవి

సి) ప్రతాపరుద్రుడు డి) రుద్రదేవుడు

10. 'ప్రతాపరుద్ర యశోభూషణం' అన్న గ్రంధాన్ని రచించినవారు ( )

ఎ) నన్నయ బి) పోతన

సి) విద్యానాధుడు డి) తిక్కన

11. నీటి ఆవిరి నీరుగా మారుటను ...........అంటారు ( )

ఎ) ఆర్ద్రత బి) ఉత్పతనము

సి) ద్రవీభవనము డి) బాష్పీభవనము

12. మన పూర్వీకులు భూమిపై ప్రవహించే నీటిని నిలువ చేయుటకు వీటిని త్రవ్వించారు ( )

ఎ) బోరుబావులు బి) చెరువులు

సి) సరస్సులు డి) సముద్రాలు

*[Contd..on 3rd page*

13. మోటుపల్లి శాసనాన్ని వేయించిన కాకతీయ రాజు........ (   )

ఎ) గణపతిదేవుడు బి) రుద్రదేవుడు

సి) రుద్రమదేవి డి) ప్రతాపరుద్రుడు

14. పటాలతో కూడిన పుస్తకాన్ని ......అంటారు (   )

ఎ) గ్లోబు బి) అట్లాస్

సి) డిక్షనరీ డి) ఎన్‌సైక్లోపీడియా

15. ఒక ప్రాంతంలో బావులన్నింటిలో నీటి మట్టం ఒకే విధంగా ఉండుటను ఇలా అంటారు (   )

ఎ) జలస్థరం బి) భూగర్భజలం

సి) వాటర్ టేబుల్ డి) భూగర్భజల అభివృద్ధి

16. భూమిలోని రాతిపొరల మధ్య చేరిన నీటి పొర .... (   )

ఎ) జల ధార బి) జల మట్టం

సి) జల స్తరం డి) వాటర్ టేబుల్

17. భారతదేశానికి ఉత్తర దిక్కున ఉన్న చివరి రాష్ట్రం ..... (   )

ఎ) ఉత్తరాంచల్ బి) జమ్మూ కాశ్మీరు

సి) పంజాబ్ డి) ఉత్తరప్రదేశ్

18. భారతదేశంలో అతి పెద్ద రాష్ట్రం .... (   )

ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్

సి) రాజస్థాన్ డి) గుజరాత్

19. కాంస్య విగ్రహాలను ప్రపంచంలో అందమైన వాటిగా వీరి కాలంలోనివి పరిగణిస్తారు (   )

ఎ) రాష్ట్రకూటులు బి) చోళులు

సి) ప్రతిహారులు డి) కాకతీయులు


20. తెలుగు భాషను గౌరవించి, ఆస్థాన భాషగా గుర్తించినవారు (   )


ఎ) రాష్ట్రకూటులు బి) కాకతీయులు

సి) చోళులు డి) ప్రతిహారులు

*[Turn Over*

**SET - II**





* * * * *